www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 11 జూన్ 2023

5

చిత్తూరు



22న వాచీలు టెండర్ కమ్ వేలం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన వాచీలను ఈ నెల 22న టెండర్ కమ్ వేలం వేయనున్నట్లు టిటిడి పిఆర్వో డాక్టరు టి.రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో టైటాన్, క్యాషియో, టైమెక్స్, ఆల్విన్, సొనాట, టైమ్‌వెల్, ఫాస్ట్‌ట్రాక్ కంపెనీల వాచీలున్నాయి. కొత్తవి, ఉపయోగించిన, పాక్షికంగా దెబ్బతిన్న వాచీలు మొత్తం 10 లాట్లు ఈ-వేలంలో ఉంచారు. వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877- 2264429 నంబరులో కార్యాలయం వేళల్లో కానీ, టీటీడీ వెబ్‌సైట్ ద్వారా కానీ వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

నిండా ముంచిన మామిడి

సాగులో నష్టాలతో రైతన్నలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మామిడి రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. ఏటా పంట చేతికొచ్చే సమయానికి ధరలు పతనం కావడం, గుజ్జు పరిశ్రమల యజమానులు సిండికేట్ మామిడి రైతులు నిలువు దోపిడీకి గురైతున్నారు. జిల్లా కలెక్టర్ రూ.19 వేలు, రూ.15.50వేలు టన్నుకు ప్రకటించినా ఏక్కడా అమలుకు నోచుకోవడం లేదు. మామిడి కాయలను మార్కెట్ యార్డులో టన్ను రూ.11 వేలకు మించి అమ్ముడుపోకపోవడంతో సాగు ఖర్చులు కూడా రావడం లేదంటూ మామిడి రైతులు గగ్గోలు పెడుతున్నా పట్టించుకొనే పరిస్థితి లేదు. ఈ ఏడాది పంట దిగుబడి 20 శాతం మించి రాకపోవడంతో మార్కెట్ యార్డులో మామిడి ఎగుమతులు అంతమాత్రంగానే ఉన్నాయి. ఈ ఏడాది మంచి ధర వస్తుందని ఆశించిన రైతుకు నిరశేమిగిలింది.

చిత్తూరు జిల్లాలోనే అధిక విస్తీర్ణంలో మామిడి సాగు చేస్తున్నారు. పడమటి మండలాలైన పూతలపట్టు, ఐరాల, చిత్తూరు రూరల్, బంగారుపాళ్యం, యాదమరి, తవణంపల్లి, గుడిపాల, పలమనేరు ప్రాంతాల్లో మామిడి సాగు అధికంగా ఉంటోంది. ఈ ప్రాంతాల్లో వర్షాపాతం తక్కువ కావడంతో రైతులు వాణిజ్య పంట మామిడి సాగుపై దృష్టి పెట్టారు. టన్ను మామిడి ఉత్పత్తి చేసేందుకు పురుగు మందులు, కూలీలు, రవాణా ఖర్చులు కలిపితే దాదాపు 20 నుంచి 25 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని మామిడి రైతులు చెబుతున్నారు. టన్నుకు రూ.19వేలు, 15వేలు ప్రకటించడంతో సాగు ఖర్చులు కూడా రావడం లేదంటున్నారు. రెండేళ్ళు కరోనా కష్టాతో నష్టపోయిన రైతులు ఈ ఏడాది కాపు తగ్గడం, కనీస మద్ధతు ధరల లేకపోవడంతో మామిడి రైతులు నిండా మునిగిపోయారు.



ఎగుమతులు అంతంతమాత్రమే...

గతంలో పోలిస్తే మామిడి ఎగుమతులు ఆశాజనకంగా లేవు. కాపు ఉంటే ధర ఉండదు, ధర ఉంటే కాపు ఉండట్లేదు. వీటికి తోడు ఆకాల వర్షాలతో కాయలపై మచ్చలు వచ్చి లోపల పురుగుపట్టి పాడైపోతంది. దీని కారణంగా ఎగుమతిదార్లు ధరలు తగ్గిస్తున్నారు. గతంలో నాణ్యమైన బంగినపల్లి, బేనిషా, నీలం, రుమాణి, కాలేపాడ్ వంటి రకాలకు రూ.40 నుండి 50వేలు టన్ను అమ్ముడుపోయేది. ఇతర రకాలకు రూ.30వేల వరకు మార్కెట్ ధర వచ్చేది. ఈ ఏడాది బేనిషా రూ.24వేలు, మల్లుబా 45వేలు, కాలేపాడ్ 40వేలు, పూల్లూరు 17వేలు ధరతో చిత్తూరు, బంగారుపళ్యం మార్కెట్ యార్డులో అమ్ముడుపోతోంది.

పెట్టుబడి రావట్లేదు..

- గోవింద స్వామి, మామిడి రైతు, ఐరాల మండలం



నాలుగేళ్ళుగా మామిడి రైతులకు కనీసం సాగు ఖర్చులు కూడా రావట్లేదు. రెండేళ్ళు కరోనాతో నష్టాలు చూడాల్సి వచ్చింది. ఈ ఏడాది పంట తగ్గించి ధర పెరిగే అవకాశం ఉంటుందని భావిస్తే తోతాపురి టన్నుకు కనీసం రూ. 11 వేలు కూడా రావట్లేదు. అకాల వర్షాలకు కాయలు రాలిపోయాయి. కాయలపై మచ్చులు వచ్చి పాడైపోతున్నాయి. అష్టకష్టాలు పడి మార్కెట్ యార్డులకు తరలిస్తే ప్రభుత్వం నిర్ణయించిన ధర కూడా ఇవ్వడం లేదు. అడితే నాణ్యత తక్కువగా ఉందంటున్నారు.

అతి తక్కువ ధరలు

- హరి, మామిడి రైతు




కష్టపడి సాగు చేసి కాయలను మార్కెట్‌కు తీసుకెళ్తే వాటిని చూసి ఏదో ఒక సాకు చూపి తక్కువ ధరకు అడుగుతున్నారు. నాణ్యత తక్కువగా ఉందని ఎగుమతి చేసేందుకు పనికిరావని ఇలా దళారులు మోసం చేస్తున్నారు. మార్కెట్ వరకు తీసుకొచ్చిన కాయలను తిరిగీ తీసుకుపోలేక వాళ్ళు చెప్పిన ధరకు అమ్ముకోవాల్సి వస్తోంది.

కార్పొరేట్ కబంధ హస్తాల్లో ప్రభుత్వాలు

కార్మికవర్గంపై పెరుగుతున్న దాడి : సిఐటియు అఖిలభారత కార్యదర్శి కెఎన్ ఉమేష్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: దేశంలో కార్మికవర్గంపై దాడి పెరుగుతున్నదని వారిని కాపాడాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కబంధహస్తాల్లో చిక్కుకుపోయాయని వారు చెప్పిందే వేదంగా తయారైందని సిఐటియు అఖిలభారత కార్యదర్శి కేఎన్ ఉమేష్ వ్యాఖ్యానించారు. సిఐటియు రాష్ట్ర తరగతులు శనివారం ఉదయం తిరుపతి నగరంలోని ఎంఆర్‌పల్లిలో ప్రారంభమయ్యాయి. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు ప్రిన్సిపల్‌గా వ్యవహరించిన ఈ తరగతులను ఉద్దేశించి కేఎన్.ఉమేష్ ప్రసంగించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ దాడి మరింత ఎక్కువైందని వివరించారు. లాభాలు కార్పొరేట్లకు, భారాలు కార్మికులకు అన్నట్టుగా తయారైందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానం తీవ్రసంక్షోభంలో కూరుకుపోయిందని దానికి భారతదేశం మినహాయింపు కాదని, ఈ సంక్షోభభారాలను కార్పొరేట్ శక్తులు తప్పించుకునేందుకు కార్మికవర్గంపై దాడిని ప్రారంభించాయని, ఇది అన్ని స్థాయిల్లో కొనసాగుతున్నదని ఆయన వివరించారు. ఇటీవల కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉపాధి కోల్పోతున్న తీరును ఆయన సోదాహరణంగా వివరించారు. ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం, కొత్త ఉద్యోగాల సృష్టి లేకపోవడం, కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణ వేగం కావడం రానున్న రోజుల్లో ప్రభుత్వరంగం అదశ్యం కావడానికి కొనసాగుతున్న చర్యలుగా ఆయన తెలిపారు. నూతన టెక్నాలజీ కార్పొరేట్ శక్తుల లాభాలకు తోడ్పడుతున్నదని, కార్మికవర్గ ఉపాధిని బలహీన పరిచేందుకు సాధనంగా తయారైందని ఉదాహరణలతో సహా వివరించారు. ప్రస్తుతం సాగుతున్న పెట్టుబడిదారీ సంక్షోభం తీవ్రత మరింత పెరుగుతుందని ఇది అన్ని స్థాయిల్లో ఉధతరూపం దాల్చుతుందని రానున్న రోజుల్లో సిఐటియు ఈ ఉద్యమాలకు అన్ని రకాలుగా నాయకత్వం వహించడానికి సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం ఈఅసంతప్తిని పక్కదోవ పట్టించడానికి కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతం పేరుతో, భాష పేరుతో, ఆహారం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నదని గుర్తు చేశారు. దేశంలోని యావత్ కార్మిక వర్గం గుర్తింపులతో నిమిత్తం లేకుండా పెద్ద ఎత్తున పోరాడాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులు కార్మికులను మోసపుచ్చే విధానాల్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్నదని కొందరు తైనాతీ ఉద్యోగ సంఘాలు భజన చేస్తున్న తీరును ఆయన ఎండగట్టారు. మధ్యాహ్నం నుంచి జరిగిన మతోన్మాదం అనే అంశంపై మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ ప్రసంగిస్తూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ పెరుగుతున్న మతోన్మాద ప్రమాదం.. దానిని కార్పొరేటు శక్తులు బలపరుస్తున్న తీరును వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు సిఐటియు రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



తరగతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఉమేష్



తరగతులకు హాజరైన ప్రతినిధులు

బోధనేతర సిబ్బంది

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మద్దతు తెలిపిన సిఐటియు



మద్దతు తెలుపుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు

ప్రజాశక్తి- గుడిపల్లి: ద్రావిడ యూనివర్సిటీలో పనిచేస్తున్న సుమారు 250 మంది బోధనేతర సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు శనివారం డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 42 రెండు రోజుల నుండి తమ న్యాయమైన సమస్యల కోసం శాంతియుత పోరాటాలు చేస్తున్న సిబ్బందికి శనివారం సిఐటియు ఆధ్వర్యంలో మద్దతు తెలియజేశారు. నాలుగు నెలల వేతనాలు 12 నెలల అరియర్స్ ఇవ్వకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. రాష్ట్రప్రభుత్వం బడ్జెట్ లేదని చేతులు దులుపుకోవడం సరైన కాదన్నారు. యూనివర్సిటీలో అధికారులు ఏదో ఒక పద్ధతిలో సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీ ఉద్యోగులు చేసిన పోరాటాల ఫలితంగా వేతనాలు పెరిగితే అన్నిచోట్ల అమలు చేస్తున్నారని తెలిపారు. పెంచిన వేతనాలు ఇవ్వకపోగా ఉన్న వేతనాలను ఒక్కొక్కరికి 3000 వరకు తగ్గించడం దుర్మార్గపు చర్యని వాపోయారు. వెంటనే వీరి న్యాయమైన కోరికలను నెరవేర్చకపోతే తీవ్రంగా పోరాటాలు చేయవల్సి వస్తుందని హెచ్చరించారు. ఇన్ని రోజుల నుండి వారు శాంతియుత నిరసనలు వ్యక్తం చేస్తున్న యూనివర్సిటీ అధికారులు పట్టించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కుప్పంలో ఉన్న అధికార ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష నాయకులు ఏ మాత్రం వీరి సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకొని ఈ ప్రభుత్వం రేకాడితే గానితే గాని డొక్కాడని వీరి సమస్యలు తెలుసుకోలేని దీనస్థితిలో ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీరి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

15న ధర్నాలను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు పిలుపు

ప్రజాశక్తి- శాంతిపురం: ఈనెల 15న ప్రాజెక్టు స్థాయిలో జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గంగరాజు పిలుపునిచ్చారు. శనివారం శాంతిపురంలో జరిగిన అంగన్వాడిల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తున్నారని దాన్ని కాపాడుకోవాలని, వేతనాల పెంచాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2017 నుండి అంగన్వాడీలకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఇప్పటివరకు ఇవ్వకపోవడం వలన తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పక్కనున్న తెలంగాణ రాష్ట్రం కంటే అదనంగా వేతనాలు ఇస్తామని హామీని నిలబెట్టుకోవాలని, వేధింపులు మానుకోవాలని, పని భారం తగ్గించాలని, అర్హులైన హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఈసమస్యలు పరిష్కారం కోసం 15న ప్రాజెక్ట్ స్థాయిలో జరిగే ధర్నాలను జిల్లాలో అన్ని ప్రాజెక్టుల్లో అమలు చేయాలన్నారు. సమావేశంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, సీనియర్ నాయకురాలు ప్రమీల, కస్తూరి, సరళ శాంతిపురం, మండల నాయకులు పాల్గొన్నారు.

ఎంపిడిఓలకు నియామకపత్రాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పదోన్నతిపై ఉమ్మడి జిల్లాలో నూతన ఎంపిడిఓలకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఛాంబర్‌లో పోస్టింగ్స్ నియామక పత్రాలను ఛైర్మెన్ శ్రీనివాసులు అందజేశారు. నూతన ఎంపిడిఓలు జెడ్పి ఛైర్మెన్, సీఈవోలను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను అర్హులకు అందేలా ఎంపిడిఓలు కృషి చేయాలని జెడ్పి ఛైర్మెన్ కోరారు. నూతన ఎంపిడిఓలు లీలామాధవి, ఎస్.అబ్దుల్ కలాం ఆజాద్, ఎస్.సుధాకర్ రెడ్డి, తాజ్‌మస్రూర్, కె.సురేష్‌బాబు, పి.భానుమూర్తి రావు, పి.శేషగిరిరావు, జి.పరమేశ్వరరెడ్డి, కె.ఉపేంద్రరెడ్డి, ఎన్.భానుప్రసాద్, కెఎన్.బాలాజీ పాల్గొన్నారు.



32 వేల గృహాలను నిర్మించేందుకు కృషి

రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి : పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రానున్న ఆరు నెలల కాలంలో దాదాపుగా 32 వేల గహాలను నిర్మించేందుకు కషి చేయాలని రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేయగా, చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎమ్మెల్సీ భరత్, డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, చిత్తూరు, సత్యవేడు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, ఆదిమూలం, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా జిల్లాలో గహనిర్మాణశాఖచే గతంలో అర్హులకు గహాలను నిర్మించడంలో సాధించిన పురోగతి కారణంగా జిల్లాకు మరిన్ని గహాలు మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. జిల్లాలో రానున్న 6 నెలల కాలంలో దాదాపుగా 32వేల గహాలను నిర్మించే పరిస్థితి ఉందని తెలిపారు. ఈకార్యక్రమం విజయవంతం అయితే జిల్లాలో అర్హులైన ఇల్లులేని నిరుపేదలందరికీ గహాలను నిర్మించి ఇచ్చి వారిని సొంతింటి యజమానులు చేసిన వారమవుతామని తెలిపారు. ఎంపిపిలు, జెడ్పిటిసిలు తమ మండల స్థాయిలో, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు తమ నియోజకవర్గపరిధిలో అర్హులను గుర్తించి వారికి గహాలను మంజూరు చేయడంలో తోడ్పాటును అందిస్తే గహనిర్మాణంలో రాష్ట్రంలో జిల్లాను భవిష్యత్తులో కూడా ప్రథమ స్థానంలో నిలబెట్టవచ్చునని తెలిపారు.



జడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

గ్రామీణ నీటిపారుదలశాఖ ద్వారాచేసిన వాటర్ ట్రాన్స్పోర్టేషన్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించడం జరిగిందని, ఈ విషయమై సభ్యులు సంతప్తి వ్యక్తం చేసారని తెలిపారు. తాగునీటి వసతి కొరకు అవసరమైన ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల నిర్మాణంలో ఉన్న వాటికి దాదాపు రూ.50కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. గహ నిర్మాణశాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం 32 వేల గహాలు మంజూరు కావడం జరిగిందని, గహనిర్మాణంలో జిల్లాను మరొక మారు రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విద్యుత్‌శాఖ ద్వారా వ్యవసాయం కొరకు ఇప్పటికే 9గంటల పాటు పగటిపూట ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, నివాస గహాలపై విద్యుత్ లైన్లు ఉన్నట్లయితే వాటికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని, నూతనంగా దాదాపు 20వేల వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి దూరదష్టితో నివాసగహాలకు, పరిశ్రమలకు ఎండాకాలంలో కూడా నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.

ఉపాధి హామీ కొరకు ఇప్పటికే నిధులను మంజూరు చేయడం జరిగిందని, మండలాలలో ఉపాధిహామీ ద్వారా నూతనంగా పనులు చేపట్టుటకు గానూ ఒక్కొక్క మండలానికి రూ.60లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 12న పాఠశాలలు ప్రారంభించే సందర్భంగా నాడు- నేడు పథకం ద్వారా పాఠశాలను ఆధునీకరణ చేయాలన్నారు. ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అవసరమైన అందరికి వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుంచి పాఠశాలల్లో రెండు ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో మొదటిది జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ, రెండవది ప్రతి పాఠశాల పరిధిలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురికి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

జిల్లాలో ఉన్న 14000 ఇండ్లు నిర్మాణాలు చేపట్టవలసి ఉందని వీటికి సంబంధించి అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వీరితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా గహాలు పొందిన లబ్ధిదారులతో మాట్లాడి వారు త్వరగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టుకునే విధంగా సహకరించాలని అన్నారు. ఈ సమీక్షలో భాగంగా వ్యవసాయశాఖకు సంబంధించి ప్రభుత్వం ద్వారా సబ్సిడీతో అందిస్తున్న ఎరువులు, విత్తనాలు, ఉచిత కరెంటు తదితర అంశాలకు సంబంధించి సచివాలయ పరిధిలోని వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్లు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. తద్వారా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సహాయం తెలుస్తుందని సత్యవేడు ఎమ్మెల్యే సభ దష్టికి తీసుకునివచ్చారు. మంత్రి స్పందిస్తూ వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన పథకాల గురించి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన పెంచాలని వ్యవసాయశాఖ అధికారిని ఆదేశించారు. దీనితోపాటు నిరుపయోగంగా ఉన్న రెయిన్ గన్‌లను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యాశాఖకు సంబంధించి ఈనెల 12న పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలల్లో నాడు -నేడు పనులను పూర్తి చేయాలని, జగనన్న విద్యా కానుక కిట్లను అందజేయలన్నారు. వైద్యఆరోగ్యశాఖ సమీక్షలో భాగంగా బాలింతలు, గర్భవతులలో రక్తహీనత నివారణకు తీసుకుంటున్న చర్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన పెంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

హౌసింగ్‌కు సంబంధించి సత్యవేడు, శ్రీకాళహస్తిలో గహ నిర్మాణాల పురోగతి నెమ్మదిగా ఉన్నదని, కాంట్రాక్టర్‌లు నిర్మిస్తున్న గహాలు నాణ్యతలో పెంచిందని సభ దష్టికి తీసుకురాగా తిరుపతి హౌసింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. జడ్పీ వైస్‌ఛైర్మన్లు రమ్య, ధనుంజయరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి, రాష్ట్ర జానపద కళల అభివద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ మురళీధర్, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ మధుబాల, ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విశ్వనాథ్, ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులైన జడ్పీసిఈఓ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకష్ణ, ఉద్యానశాఖ అధికారి మధు సూదన్‌రెడ్డి, పిఆర్ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ విజయ్ కుమార్‌రెడ్డి, డిఆర్‌డిఎ, డ్వామా, హౌసింగ్ పీడీలు తులసి, గంగాభవానీ, పద్మనాభం, ట్రాన్స్కో, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు క్రిష్ణారెడ్డి, శంకర్ బాబు, ఇన్చార్జ్ డిఎం అండ్ హెచ్ఓ రాజశేఖర్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జూలై నెలాఖరుకు గృహనిర్మాణాలు పూర్తి కావాలి

కమిషనర్ డాక్టర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక సంస్థ పరిధిలోని జగనన్న హౌసింగ్ కాలనీల్లో ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గహనిర్మాణాలన్నీ జూలై నెలాఖరుకు పూర్తిచేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. కమిషనర్ శనివారం ఉదయం నగరపాలక పరిధిలోని అనుప్పల్లి, బండపల్లి 1,2 లేవట్లను సందర్శించారు. లేఅవుట్‌లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను, పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం లేఅవుట్ వారీగా గహనిర్మాణాలు జరుగుతున్న తీరుపై వార్డు అమినిటీ, ఇతర కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు, సూపర్వైజర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారుల వారీగా ఇళ్ల నిర్మాణాలు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి, జూలై 31 నాటికి ఎన్ని పూర్తి చేయగలం అనే అంశాలపై సమీక్షించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... లేఅవుట్‌లో ప్రస్తుతం ఆర్ఎల్, ఆర్సీ దశలో ఉన్న గహ నిర్మాణ పనులను వేగవంతం చేయడం ద్వారా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేయించి గహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం లబ్ధిదారులకు అవసరమైన సహకారాన్ని అందించాలని, మేస్త్రీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన వారికి రుణాలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రుణాల పొందినవారు ఇళ్లనిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, సీఎంఎం గోపి, టీపీవో మురళీకష్ణ, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.



ఇళ్లనిర్మాణాలను పరిశీలిస్తున్న నగర కమిషనర్

'విజయ'ని అమూల్‌కి అప్పగించడం దారుణం

ప్రజా'దృష్టి'



ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పాడి రైతులను ఆదుకున్న విజయ డెయిరీని రాష్ట్ర ప్రభుత్వం అమూల్‌కి అప్పగించడానికి గత సంవత్సరం డిసెంబర్ 12న నిర్ణయం చేస్తే మొన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదించి 99సంవత్సరాలకు లీజుకి ఇవ్వడానికి తీర్మానించారు. చిత్తూరులో కలెక్టరేట్‌కి సమీపంలో ఉన్న విజయ డెయిరీ 28.85ఎకరాలు విస్తీర్ణంలో ఉంది. ఇక్కడే కాకుండా జిల్లాలో వీకోట, పలమనేరు, మదనపల్లి, పిచ్చాటూరు, తదితర చోట్ల ఆస్తులు కూడా ఉన్నాయి. వీటి విలువ రూ.600కోట్ల పైనే ఉంటుంది. అలాంటి విజయ డెయిరీ 99 సంవత్సరాలకు కేవలం 100కోట్లకు లీజుకి ఇవ్వడం అంటే పూర్తిగా అప్పగించడమే. గత ప్రభుత్వం తన స్వార్థం కోసం లాభాల్లో నడుస్తున్న విజయ డెయిరీని ఒక కలంపోటుతో నష్టాలు ఊబుల్లోకినెట్టి మూసి వేయడం జరిగింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చిత్తూరు పర్యటన సందర్భంగా అధికారంలోకి వస్తే విజయ డెయిరీ పునరుద్ధిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీతో చిత్తూరు జిల్లా ప్రజానీకం వైయస్సార్ పార్టీకి ఘనవిజయం సాధించి పెట్టారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలుగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోక పోగా నేడు ఆ డెయిరీని గుజరాత్ సంస్థ అయిన అమూల్‌కి అప్పనంగా అప్పగించే పనిచేస్తుంది. సహకార రంగంలో నడుస్తున్న విజయ డెయిరీ రైతులు వాటాలు కూడా లక్షల్లో బ్యాంకుల్లో ఉన్నాయి. సహకార రంగంలో ఉంటే వచ్చే లాభాలను బోనస్ రూపంలో రైతులకు పంచుతారు. అమూల్‌కి అప్పగించడం వలన వచ్చే లాభాలను కూడా అమూల్కే వెళ్ళుతాయి. రైతులు భారీస్థాయిలో నష్టపోతారు. జిల్లాలో 1990-91 ప్రాంతంలో చిత్తూరు విజయ డెయిరీలో వచ్చిన 40లక్షల రూపాయలను బోనస్ రూపంలో రైతులకు పంచడం జరిగింది. మరి అలాంటి పరిస్థితి రైతులు ఇప్పుడు కోల్పోతారు. చిత్తూరు జిల్లాలో వ్యవసాయం దెబ్బతిన్న తర్వాత అత్యధికంగా రైతులు పాడి ఆవులు నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. విజయ డెయిరీ మూతపడిన తర్వాత పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న ప్రైవేటు డెయిరీలు రైతులను దగాజేస్తున్నాయి. రైతుల దగ్గర తక్కువ రేటుకు పాలనుకొని మార్కెట్లో అత్యధికంగా అమ్ముకుంటూ కోట్ల రూపాయల గడిస్తున్నారు. ప్రభుత్వాలు ప్రజలకు అండగా ఉండాలి కానీ ప్రైవేట్ యాజమాన్యాలకి తొత్తులుగా వ్యవహరిస్తున్నాయి. పక్కనున్న తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో ఆ రాష్ట్రాల సహకార రంగాన్ని కాపాడుకోవడానికి ప్రమాదకరమైన అమూల్ సంస్థను వ్యతిరేకించి రాష్ట్రంలో అడుగుపెట్టనీయకుండా చేశారు. మరి మన రాష్ట్రంలో మాత్రం అమూల్ సంస్థకు ఎర్ర తివాచి పరిచి స్వాగతం పలుకుతున్నారు. ఇది పూర్తిగా పాల రైతులను మోసం చేయడమే. చిత్తూరు జిల్లా రైతాంగం విజయ డెయిరీని టిటిడికి అప్పగించి కొనసాగించాలని డిమాండ్ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. 600కోట్ల విలువ చేసే ఆస్తులను కేవలం 100కోట్ల రూపాయలకు అమూల్‌కు అప్పనంగా అప్పగించే ప్రయత్నం లీజు పేరుతో చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని జిల్లా ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

- విజిఆర్

ముగిసిన వేసవి శిక్షణ తరగతులు



ప్రజాశక్తి-గంగవరం: గంగవరంశాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో గత మే నెల 8వ తేది నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నైనారు మధుబాల, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్ లావణ్య ఆదేశాల మేరకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాదం నాయుడు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. గ్రంథాలయాలు, విజ్ఞాన భాండాగారాలని ప్రతి విద్యార్థి నిత్యం గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, పుస్తక పఠనంతో విజ్ఞానం అభివద్ధి చెందుతుందని తెలియజేశారు. చిత్రలేఖనం, వ్యాసరచన, కథలు, పద్యాలు చెప్పడం తదితర పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి.శ్రీకాంత్ రెడ్డి, పాలకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ సేవకు ఇంటర్నేషనల్ అవార్డు

ప్రజాశక్తి-పుంగనూరు: పేద ప్రజలకు, సమాజానికి చేసిన సేవను గుర్తించి ఇంటర్నేషనల్ అచీవ్ అవార్డును ఇచ్చినట్లు ఆర్యవైశ్య మహాసభ యువ నాయకులు, లైన్స్ క్లబ్ సభ్యులు అమరావతి సురేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పుంగనూరుకు చెందిన సురేష్‌కు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన జ్ఞాన హదయ ఫౌండేషన్ వారు ఇంటర్నేషనల్ అవార్డును బహుకరించారు. గత పది సంవత్సరాలుగా చేసిన సమాజ సేవను గుర్తించి రాజస్థాన్ రాష్ట్రం కోటా టౌన్‌కి చెందిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అవార్డును అందజేశారు. వారి నుంచి పుంగనూరు ఆర్యవైశ్య సంఘానికి పంపినట్లు తెలిపారు. ఈ అవార్డును తీసుకోవడంతో ఆర్యవైశ్య సంఘ, లైన్స్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఈ ఇంటర్నేషనల్ అవార్డు నాకు రావడంతో మరింత బాధ్యతలు పెరిగాయని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

థామస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్‌ను గంగాధర నెల్లూరు మండలానికి చెందిన ఆ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం శ్రీరంగరాజుపురం మండలం టీడీపీ కార్యాలయం వద్ద నియోజకవర్గ టీడీపీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి నియాజ్‌అలీ, పార్లమెంట్ టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కామసాని కోదండరెడ్డి, లాయర్ శరవణ కుమార్, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు జ్యోతి యాదవ్‌లు కలిసి థామస్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.

రెడ్డి మహేష్‌కు అభినందనలు



ప్రజాశక్తి-పుంగనూరు: యువతలో అద్భుత నైపుణ్యాలు పెంచి సమాజాన్ని నిర్మించడంతో పాటు నైతిక విలువలు పెంచేందుకు కృషి చేసినందుకు అవార్డు దక్కిందని రెడ్డి మహేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. యువతకు కరాటే, బాక్సింగ్‌లలో అద్భుతమైన నైపుణ్యాలు పెంచాలని, వారి అభివద్ధికి అంకితభావంతో అవగాహనను వ్యాప్తి చేసినందుకు నేషనల్ అచీవర్స్ అవార్డు 2023 సాధించానని చెప్పారు. ప్రతి సంవత్సరం యువతలో సమాజ స్ఫూర్తి, నైతిక విలువలు పెంచే దిశగా అడుగులు వేయించి ఆత్మవిశ్వాసం పెంచే విధంగా చేసినందుకు దేశవ్యాప్తంగా అట్టి వారిని గుర్తించి సోషల్ పాయింట్ ఇందిరా వారు ఈ అవార్డును అందజేస్తారని తెలిపారు. అవార్డు రావడంతో రెడ్డి మహేష్‌కు మిత్ర బృందం అభినందనలు తెలిపారు.

నేడు యువత చైతన్య సదస్సు


ప్రజాశక్తి-రామకుప్పం: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఆదివారం తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించే యువత చైతన్య సదస్సును విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు, తెలుగు యువత మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శంకర్ చలం కోరారు. ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బందార్లపల్లి క్రాస్ వరకు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక బిఎంఆర్ కల్యాణమండపానికి చేరుకుని అక్కడ సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు మండలంలోని యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

కూరగాయల పంపిణీ



ప్రజాశక్తి-పలమనేరు: స్థానిక పట్టణంలోని శ్రీవారి సేవకుడు కాపుపల్లి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో బెంగళూరు సిటీలోని కళాసపాలెం కూరగాయల మార్కెట్ నుంచి తిరుమల నిత్యాన్నదానానికి కూరగాయలను మండి యజమానుల ఆధ్వర్యంలో ఉచితంగా సేకరించి టీటీడీ వాహనంలో తిరుమలకు శనివారం తరలించారు. ఈ సందర్భంగా వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గోవిందనామ స్మరణం చేశారు. కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, మధు, సురేష్, శ్రీకాంత్, బాబు, సోమశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ



ప్రజాశక్తి-పలమనేరు: ఏపీఎస్ఆర్టీసీ పలమనేరు డిపోలో ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ డిపో మేనేజర్ రామకష్ణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత మే నెలకు సంబంధించి ఎక్స్‌ప్రెస్ బస్‌లో ఎక్కువ ఇపికె సాధించిన కండక్టర్ కెఎస్ఆర్ గుప్తా, అదేవిధంగా పల్లెవెలుగు బస్ కండక్టర్ సి.మనిని అభినందించారు. వారు విధుల్లో చూపించిన సేవలను గుర్తించి రూ.100 క్యాష్ అవార్డు అందజేశారు. ఆర్టీసీ ఉద్యోగులు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

వర్గపోరుతో టిడిపి సమావేశం వాయిదా



ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: టిడిపి అధిష్టానానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సమస్య వెంటాడుతూ ఉంది. ఈ నేపథ్యంలో గత వారం అల్లాగుంట గ్రామానికి చెందిన డాక్టర్ థామస్ అనే వ్యక్తిని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తూ అధికారికంగా ప్రకటన వెలువడింది. దీంతో తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి ప్రతి మండలంలో కొబ్బరికాయలు కొట్టడం, గుడిలో అర్చనలు చేయించి మొక్కులు తీర్చుకోవడం ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి మంచి ఉత్సాహంతో ఉన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో ఆరు మండలాలు కలిపి ఒక్కచోట కార్యకర్తల మీటింగ్ పెట్టాలని డాక్టర్ థామస్ కార్యకర్తలతో చర్చించి శనివారం ఎస్ఆర్ పురం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మీటింగ్ ప్రారంభ కాకముందే ఇరువర్గాలు ఘర్షణలకు దిగారు. దీంతో పార్టీ సమావేశం వాయిదా పడి నాయకులు వెనుతిరిగారు.

గొడవ ప్రారంభం ఇలా...

ఎస్ఆర్ పురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఆరు మండలాల టీడీపీ అధ్యక్షులు మూకుమ్మడిగా నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు నాయకత్వాన్ని నిరాకరించారు. విషయాన్ని గ్రహించిన సమన్వయకర్త ఈ కార్యక్రమం నుంచి అలక భూని వెళ్లిపోయారు. ఎస్సీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ థామస్ గెలుపును ఓర్వలేకే వర్గ పోరును సృష్టించి భీమినేని వెళ్లిపోయాడంటూ ఎస్సీ నాయకులు ఆరోపించారు. మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి సమక్షంలో భీమినేని వర్గం, అసమ్మతి వర్గీయులు బాహాబాహీకి దిగారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ థామస్ మాట్లాడుతూ మన అందరూ కావాలి ప్లీజ్ తమ్ముడు అంటూ సమన్వయపరిచారు. నియోజకవర్గం వర్గం, టీడీపీ వర్గపోరుతో అట్టుడుకింది. ఈ నేపథ్యంలో అర్ధాంతరంగా నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం ముగిసింది. కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మబ్బు దేవనారాయణరెడ్డి, మాజీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, జిల్లా కోఆర్డినేటర్ బీద రవిచంద్ర, ఎమ్మెల్సీ దొరబాబు, నగరి ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు.

పురిటి బిడ్డను చెత్తలో పడేసిన కసాయిలు




ప్రజాశక్తి-రామకుప్పం: నవమాసాలు మోసి... ఆడబిడ్డ పుట్టిందని ఎవరో కసాయిలు చెత్తలో పడేసి వెళ్లిన దురదృష్టకర సం ఘటన మండలంలో చోటుచేసుకుంది. శనివారం కుప్పం-పలమనేరు జాతీయ రహదారి అయిన మండల పరిధిలోని చెల్దిగానిపల్లి గ్రామ సమీపంలో అప్పుడే పుట్టిన ఆడపిల్లను చెత్తలో పడవేసి వెళ్లిన వైనం వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకు.. చల్దిగానిపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం దంపతులు పశుగ్రాసం తీసుకొచ్చేందుకు తమ పొలానికి వెళ్ళగా ఓ సంచిలో ఆడపిల్ల కేకలు రావడం చూసి అక్కున చేర్చుకున్నారు. దీంతో తమకు దేవుడు ఇచ్చిన బిడ్డగా తామే పెంచుకుంటామన్నారు. ఎంతో మంది దంపతులు బిడ్డలు లేక నిత్యం దేవాలయాల్లో పూజలు చేసి, రూ.లక్షలతో వైద్య పరీక్షలు చేసుకున్నప్పటికీ సంతానం లేక మహిళలు ఆవేదన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు చూస్తుండటంతో గ్రామస్తులు చెలించిపోయి ఆడబిడ్డను చెత్తలో పడేసిన వారిని చీదరించుకున్నారు. ఈ సంఘటనపై పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

తప్పుడు కేసులతో పరిపాలన కొనసాగించలేరు



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: తప్పుడు కేసులతో పరిపాలన కొనసాగించలేరని మండల తెలుగుదేశం అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం అధ్యక్షులు మాట్లాడుతూ మొగలివారి పల్లి గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు ఆ పార్టీ పోస్టర్లు, తోరణాలు ఉంచడంపై తప్పుడు కేసులు నమోదు చేశారని పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులను వైసీపీ నాయకులను ఎక్కడా దూషించిన దాఖలాలు లేవని అలా దూషించినట్టు నిరూపిస్తే పార్టీ పదవులకు రాజీనామా చేస్తామన్నారు. తప్పుడు కేసులు నమోదు చేసి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇకనైనా నియోజకవర్గ అభివద్ధి పనులకు స్థానం కల్పించి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎల్ నాయకులు థామస్, చిన్నయ్య, రవి, జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భగవంత్ కేసరి ట్రైలర్ విడుదల

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తెలుగు చిత్ర సీమలో తనదైన గుర్తింపుతో ప్రేక్షక ఆదరణ పొందుతున్న కథానాయకుడు నందమూరి బాలకష్ణ పుట్టినరోజు సందర్భంగా తిరుపతి ప్రతాప్ థియేటర్‌లో 'భగవంత్ కేసరి' ట్రైలర్ బటన్ నొక్కి టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ థియేటర్స్ అధి నేత చదలవాడ కష్ణమూర్తి, నందమూరి బాలకష్ణ అభిమాన సంఘ నాయకుడు మనోహర్ రెడ్డి, కష్ణయాదవ్, యస్వంత్ రెడ్డి, మనోహర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల సెలవులను పొడిగించాలి: ఏఐఎస్ఎఫ్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య చిత్తూరు జిల్లా ముఖ్యుల సమావేశం స్థానిక ఎస్‌టియు భవన్‌లో నిర్వహించడం శనివారం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను జూన్ 12 నుండి ప్రారంభం చేయాలని ఇచ్చిన ఆదేశాలను ఎండలు దష్ట్యా పాఠశాలలకు మరో 10రోజులు సెలవులు పొడిగించాలని కోరారు. గత రెండు, మూడు రోజులుగా రాష్ట్రంలో వడగాల్పులు ఎక్కువై ఎండలకు ట్రాఫిక్ సిగ్నల్స్ సైతం కరిగిపోతున్నాయని, తల్లిదండ్రులు ఎండలకు భయపడి విద్యార్థులను పాఠశాలలకి పంపాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారన్నారు. ఏప్రిల్ 24 నుండే సెలవులు ప్రకటించాల్సిన ఉండగా రాష్ట్ర ప్రభుత్వం 30వరకు పాఠశాలలను కొనసాగించిందన్నారు. విద్యార్థులకు ఇచ్చే జగనన్న విద్యా కానుక కూడా పాఠశాలల ప్రారంభం రోజే పూర్తిగా అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే పాఠశాల కమిషనర్ పాఠశాల సెలవు కొనసాగించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను, తల్లిదండ్రులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాల చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రవీణ్ నాయకులు యశ్వంత్ పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి చక్రస్నానం



ప్రజాశక్తి-సోమల: మండలంలోని కమ్మపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారికి ఘనంగా చక్రస్నానం వేడుకను నిర్వహించారు. ఉదయం మహా పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, వసంతోత్సవం నిర్వహించి ఆపై చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం పుష్పయాగం, ఊంజల్ సేవ, పవళింపు సేవ కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి దర్శనాన్ని చేసుకొని తరించారు.

వైసీపీలో ఉద్యోగులకు మోసం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: అధికారంలోకి రాగానే కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు టైం స్కేల్ ఇస్తామని చెప్పిన వైసిపి ప్రభుత్వం నేడు మాట తప్పి మోసం చేస్తోందని చిత్తూరు పార్లమెంటరీ టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రావిళ్ల మాధవ నాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన పుత్తూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షమందికి పైగా కాంట్రాక్టు ఉద్యోగులు ఉంటే, కేవలం 10,117 మందినే రెగ్యులైజ్ చేస్తూ ఉత్తర్వులివ్వడం దారుణమన్నారు. టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం యాదవ్, కార్యదర్శి నిరంజన్ రెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శి బాలకష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులపై తప్పుడు కేసులు

ప్రజాశక్తి-గూడూరు: బాలాయపల్లి మండలంలో తప్పుడు కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం ఆర్డీ వో కిరణ్‌కుమార్‌కు విన్నవించారు. పుచ్చలపల్లి శ్రీనివాసులు రెడ్డి, పుచ్చలపల్లి హరిణి, యల్లంటి జనార్దన్ రెడ్డి, పుచ్చలపల్లి వెంకటరామిరెడ్డిలు పేదలకు అండగా నిలిచిన గజ్జల రాజగోపాల్‌ను దారికాచి నరికేస్తానని బెదిరించారని వాపోయారు. కార్యక్రమంలో గూడూరు పట్టణ కార్యదర్శి జోగి శివకుమార్, కె.వి.పి.యస్.నాయకులు ప్రసాద్, యస్. సురేష్, సి.ఐ.టి.యు ఆటో కార్మిక సంఘం జిల్లా నాయకులు బి.వి.రమణయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



ప్రజాశక్తి-రొంపిచెర్ల: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసుల సమాచారం మేరకు వివరాలు.. మదనపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు తిరుపతి నుండి మదనపల్లి వెళ్తుండగా పీలేరు నుంచి తిరుపతికి ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఎస్.కృష్ణ చైతన్య రెడ్డి (19) శనివారం ఢీకొంది. కృష్ణ చైతన్య రెడ్డి తిరుపతిలోని బైరాగిపట్టెడకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఎస్ఐ తులసీరామ్ సంఘటనా స్థలానికి చేరుకొని 108 వాహనం ద్వారా గాయపడిన ద్విచక్ర వాహనదారుడిని తరలించారు. ప్రస్తుతం కృష్ణ చైతన్య పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

వైసీపీ కార్యకర్తకు నివాళి



ప్రజాశక్తి-నగరి: మున్సిపల్ పరిధి కీళపట్టులోని తన ఇంటివద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో శనివారం మృతిచెందిన వైసీపీ కార్యకర్త టి.సంజయ్ మృతదేహానికి మంత్రి ఆర్కే రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతుని కుటుంబ సభ్యులను పార్టీ అండగా ఉంటుందని చెప్పి ఓదార్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు చంద్రారెడ్డి, యాకోబ్ ఉన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం




ప్రజాశక్తి-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండలం కలగుంట నుంచి నేలపట్టుకు వెళ్లే దారిలో శనివారం అక్రమంగా 55 ప్లాస్టిక్ గోతాల్లో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని తిరుపతి విజిలెన్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

నెల్‌కాస్ట్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం




ప్రజాశక్తి-ఓజిలి: నెల్‌కాస్ట్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఓజిలి మండల పరిధిలోని పెద్దపరియ నెల్‌కాస్ట్ పరిశ్రమలో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పటిలాగే శనివారం విధులకు హాజరైన గుర్వబేస్, రాజేంద్ర సింగ్, వికాష్ వారన్ బాయిలర్‌లోని చెత్తను తొలగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు బయిలర్‌లో నుంచి మంటలు చెలరేగడంతో ముగ్గురికి శరీర భాగాలు కాలి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను యాజమాన్యం చెన్నై ఆసుపత్రికి తరలించి వైద్య సేవలను అందిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఆదిలక్ష్మి విచారిస్తున్నారు. నెల్‌కాస్ట్ ప్రమాదం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సీఐటీయూ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ చాపల వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు ఎస్.ముకుందా పరిశీలించారు.

చేనేత వస్త్రాలతో వెంకటగిరికి కీర్తి



ప్రజాశక్తి-వెంకటగిరి: ప్రపంచ స్థాయిలో వెంకటగిరికి చేనేత వస్త్రాలతో ప్రత్యేక కీర్తి వచ్చిందని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఛైర్మన్, వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం వెంకటగిరి 6వ వార్డు ఎన్‌టీఆర్ కాలనీలో భావనా ఋషి క్లస్టర్ కార్యక్రమానికి హాజరయ్యారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివద్ధికి కషి చేస్తున్నట్లు తెలిపారు. భావనా ఋషి క్లస్టర్ అభివద్ధికి మొదటి విడతగా మంజూరైన నిధులతో లబ్ధిదారులకు చేనేత పరికరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ నక్క భానుప్రియ, ఆరో వార్డు కౌన్సిలర్ జానకి రామయ్య, ఏడో వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి, చేనేత రాష్ట్ర కమిటీ సభ్యులు నక్క వెంకటేశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు లక్కనేని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

షాక్ కొడుతున్న విద్యుత్ ఛార్జీలు



ప్రజాశక్తి-పలమనేరు: ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీలు షాక్‌కు గురి చేస్తున్నాయని మాజీమంత్రి అమర్‌నాథ్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ ఛార్జీల పెంపు, ప్రజలు పడుతున్న ఇబ్బందులపై స్థానిక కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచలేదని అలాంటిది జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటికి ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయన్నారు. కరెంటు కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్కువ వోల్టేజ్ విద్యుత్ సరఫరా కారణంగా చేనేత కార్మికులు, ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్న జగన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమయ్యారని, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కనీసం మూడు, నాలుగు గంటలు కరెంటు కూడా అందడం లేదన్నారు. వైఎస్ అవినాష్ రెడ్డికి చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ నుంచి రూ.2624 కోట్లు ఖర్చు చేసి నాసిరకం విద్యుత్ పరికరాలను ఈ ప్రభుత్వం కొనుగోలు చేయడంతోనే విద్యుత్ కోతలు, లో వోల్టేజీ తదితర సమస్యలు ఏర్పడ్డాయి అన్నారు. ఇక డిస్కమ్‌లు ఎదుర్కొంటున్న ఆర్థిక లోటును పూడ్చటానికి జగన్ సర్కార్ ప్రజలపై భారం మోపుతూనే ఉందని, విద్యుత్ ఛార్జీల పెంపు కారణంగా 1.47 కోట్ల కుటుంబాలపై భారం పడుతుందన్నారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని జగన్ హామీ ఇచ్చి, నేడు ఆ మాట తప్పి కేవలం ఎస్సీ, ఎస్టీ కాలనీలకు మాత్రమే పరిమితం చేశారన్నారు. ఇక రైతులకు సకాలంలో ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయకుండా స్మార్ట్ మీటర్ల పేరుతో ఈ ప్రభుత్వం దోపిడీ చేయాలనుకుంటున్నదన్నారు. కేంద్రం తీసుకునే రైతు వ్యతిరేక నిర్ణయాలను తెలంగాణ ప్రభుత్వం బల్లగుద్ది వ్యతిరేకించిందని, కానీ జగన్ రెడ్డి మాత్రం తనపై ఉన్న కేసుల నుంచి బయటపడేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాలకు వంత పాడుతున్నారన్నారు. చంద్రబాబు హయాంలో మిగులు విద్యుత్‌ను సాధించి దక్షిణ భారతదేశంలో ఏపీ మొదటి స్థానంలో ఉండేదని, నీతి అయోగ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ప్రిపేర్డ్ నెస్ ఇండెక్స్‌లో అగ్రగామిలో నిలిచిందన్నారు.

స్మార్ట్ మీటర్ల కుంభకోణం పై విచారణ చేయాలి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: స్మార్ట్ మీటర్ల కుంభకోణంపైన సిబిఐ విచారణ జరిపించాలని టిడిపి నాయకులు సప్తగిరి ప్రసాద్, కోదండ యాదవ్, మోహన్‌రాజ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 18లక్షల 50వేల పైచిలుకు ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు అమర్చడానికి షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ అనే జగన్ బినామీ కంపెనీకి ఈకాంట్రాక్టుని దాదాపు 6,888 కోట్ల విలువ కలిగిన కాంట్రాక్ట్‌ని అప్పజెప్పి అందులో వచ్చిన కమిషన్‌తో ఎన్నికల ఖర్చులకు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్‌కు రూ.6000లు, నిర్వహణ ఖర్చు ఐదు సంవత్సరాలకు గాను మొత్తం రూ.350000లు అవుతుందని పత్రికలు గోషిస్తే, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాదు.. కాదు.. కేవలం రూ.14,450లు మాత్రమే అవుతుందని ప్రకటిచడం దారుణమన్నారు.



సీతారాముల సేవలో పవిత్ర రెడ్డి



ప్రజాశక్తి-తొట్టంబేడు: మండలంలోని చిన్న కనపర్తి హరిజనవాడలో శ్రీసీత,లక్ష్మణ, హనుమంత్ సమేత శ్రీరామ చంద్రమూర్తి బింబ ప్రతిష్ట కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి పాల్గొని సీతారాములను శనివారం దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపి, ఎంపీటీసీ సుబ్రమణ్యం, మణి నాయుడు, చంద్రయ్య నాయుడు, నరసింహ నాయుడు, సురేష్, చంద్ర, సుబ్రమణ్యం, రాధ, శ్రీరాముల రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, అలయ్య, భాస్కర్, మణి, దీపక్ రెడ్డి, నాగమణి, వెంగాల్ రావు, తీర్థరామన్ తదితరులు పాల్గొన్నారు.